క్లుప్తంగా

నేడు దూదేకుల ఆత్మీయ సమ్మేళనం

కోవెలకుంట్ల: పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో సోమవారం కోవెలకుంట్ల, సంజామల మండలాల దూదేకుల సామాజిక వర్గాల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసినట్లు ఆ సంఘం జిల్లా యువజన అధ్యక్షుడు, న్యాయవాది డీసీ ఉసేన్ తెలిపారు. రెండు మండలాల దూదేకులతో నిర్వహిస్తున్న కార్యక్రమానికి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఏపీ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కర్రా గిరిజ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రా హర్షవర్ధన్‌రెడ్డి, నూర్‌బాషా(దూదేకుల ముస్లింమైనార్టీ) సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, వైఎస్సార్‌సీపీ మైనార్టీ విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సయ్యద్‌బాజీ, తదితరులు హాజరవుతారన్నారు. దూదేకులలు అధిక సంఖ్యలో హాజరై ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

బనగానపల్లె రూరల్ : స్థానిక అగ్నిమాపక కేంద్రం కార్యాలయంలో ఫైర్ ఆఫీసర్ నరసింహులు ఆధ్వర్యంలో అగ్నిమాపకవారోత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ముందుగా అగ్నిప్రమాద సంఘటనల్లో మృతి చెందిన వారిని గుర్తు చేసుకుంటూ కొద్ది సేపు మౌనం పాటించారు. అలాగే బనగానపల్లె ఆర్టీసీ డిపో మేనేజర్ కిశోర్‌కుమార్ చేతుల మీదుగా అగ్నిప్రమాద వారోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.

సంతాపం

బనగానపల్లె రూరల్ : పట్టణానికి చెందిన ముస్లింల మైనార్టీ నాయకుడు జాహిద్ బీన్ మహమ్మద్(49) శనివారం గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఆదివారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి జాహీద బీన్ మహమ్మద్ ఇంటి వద్దకు వెళ్లీ ఆయన మృత దేహానికి పూల మాలవేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో సయ్యద్‌బీన్ మహమ్మద్, గౌండావలి తదితర వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

డోన్ టౌన్ : అగ్నిప్రమదాలపై అప్రమత్తంగా ఉన్నప్పుడే నష్ట నివారణలను తగ్గించుకోవచ్చు అని డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, డోన్ అగ్నిమాపకశాఖ అధికారి రంగస్వామి గౌడ్ అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఆదివారం స్థానిక కేంద్రంలో డీఎస్పీ శ్రీనివాసరెడ్డితో కలిసి కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం సిబ్బంది ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పట్టణ సీఐ ప్రవీణ్‌కుమార్,అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాయ మాటలతో మభ్యపెట్టారు !

కొలిమిగుండ్ల: మాయమాటలతో మభ్యపెట్టి తమకు ఇష్టం లేకున్నా టీడీపీ కండువాలు కప్పారని బెలుం శింగవరంకు చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం టీడీపీ అభ్యర్థి బీసీ జనార్దనరెడ్డి సతీమణి ఇందిరమ్మ, టీడీపీ నాయకుడు ఐవీ పక్కీరారెడ్డి సమక్షంలో తమకు ఇష్టం లేకున్నా టీడీపీ కండువాలు వేశారని వారు ఆరోపించారు. దీంతో రోజు గడవకుండానే వారు మళ్లీ ఆదివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. గ్రామానికి చెందిన రామచంద్రుడు, మునగాల భాస్కర్, షేక్ హుశేన్‌వలి, రమేష్, షేక్ మహ్మద్ హుశేన్, హుశేన్‌వలితో పాటు మొత్తం ఏడు కుటుంబాలు తిరిగి వైఎస్సార్‌సీపీలో చేరాయి. వీరికి జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు పేరం రాంశకర్ రెడ్డి, నాగేశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు పేరం సత్యనారాయణరెడ్డి, సత్తిగారి రామిరెడ్డి, సోమశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలి


ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కాటసాని జయమ్మ, కాటసాని మేధాశ్రీరెడ్డి

బనగానపల్లె : సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని, ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు పోచా బ్రహ్మానందరెడ్డి, కాటసాని రామిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సతీమణి కాటసాని జయమ్మ, కోడలు మేధాశ్రీరెడ్డి ప్రజలను కోరారు. మండలంలోని ఇల్లూరుకొత్తపేటలో ఆదివారం సాయంత్రం వారు ఎన్నికల ప్రచారం చేశారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని ఈ సందర్భంగా వారు ప్రజలకు వివరించారు. టీడీపీ అధినేత చంద్రబాబు మోసపూరిత హామీలను నమ్మొద్దని, ప్రజల వద్దకే పాలన కొనసాగించేందుకు మరోమారు వైఎస్సార్‌సీపీని గెలిపించాలని ప్రజలను కోరారు. సర్పంచ్ రమణ, వైఎస్సార్‌సీపీ నాయకులు కె వెంకటసుబ్బారెడ్డి, రా ఘవరెడ్డి, బీవీ సుబ్బారెడ్డి నారాయణ, లక్ష్మీనరసయ్య, చోట హుస్సేన్, లక్ష్మీరెడ్డి, రామసుబ్బారె డ్డి రఘురాముడు, వెంకటసుబ్బారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు జీటీ శ్రీవేణి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధికి తోడ్పడండి

- మోడల్ నియోజకవర్గంగా డోన్‌ను తీర్చిదిద్దాం
- మంత్రి బుగ్గన సమక్షంలో వివిధ గ్రామాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరిక


మంత్రి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన ఉడుములపాడు టీడీపీ కార్యకర్తలు


వైఎస్సార్‌సీపీలో చేరిన సిద్దనగట్టు గ్రామస్తులతో మంత్రి బుగ్గన

డోన్ : రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి ప్రతిఒక్కరూ తోడ్పడాలని, రెండవసారి కూడా వైఎస్సార్‌సీపీని గెలిపిస్తే సీఎం వైఎస్ జగన్ సారథ్యంలో రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకుపోతుందని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. తన స్వగృహంలో ఆదివారం మంత్రి బుగ్గన సమక్షంలో వివిధ గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరారు. మండలంలోని ఉడుములపాడు గ్రామానికి చెందిన మధురెడ్డి ఆధ్వర్యంలో రమేష్, రంగస్వామి, రామక్రిష్ణ, శేఖర్, చిరంజీవి, శ్రీను, హరి, రామాంజనేయులు, జయప్రతాప్, ప్రవీన్, ప్రభు, శ్రీను, శకుంతలమ్మ, లక్ష్మీదేవి, ఓంరాజ్, రాధమ్మ, రమాదేవి, పార్వతమ్మ, గూడూరు లక్ష్మీదేవి, ప్యాపిలి లక్ష్మీదేవి, పార్వతి, నిర్మల, పద్మావతి, రామకలక్ష్మీతో పాటు 30 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. వైఎస్సార్‌సీపీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన మంత్రి డోన్‌ను మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దామని, మరోసారి ఆశీర్వాదించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి, జెడ్పీటీసీ బద్దల రాజ్‌కుమార్, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ మల్లెంపల్లె రామచంద్రుడు, మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, వైస్ చైర్మన్ జాకీర్‌హుసేన్, పార్టీ నంద్యాల జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు పోస్టుప్రసాద్, పార్టీ పట్టణ అధ్యక్షులు కురుకుందు హరి, మండల అధ్యక్షులు దొరపల్లె చిరంజీవి, మార్కెట్‌యార్డు వైస్‌చైర్మన్ మదన్ యాదవ్, మల్లికార్జునరెడ్డి, మహేశ్వరరెడ్డి, నాయకులు సోమేష్ యాదవ్, జగదుర్తి మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

– ప్యాపిలి మండలం సిద్దనగట్టు గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు అడ్వకేట్ నాగభూషణం రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో 30 కుటుంబాలు మంత్రి బుగ్గన సమక్షంలో ఆదివారం టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. పార్టీలో చేరిన వారిలో శ్రీనివాసులు, దామోదర్, మల్లికార్జున, శివన్న, నారాయణ, నాగప్ప, రవికుమార్, శంకరయ్య, శాంతయ్య, భీమేష్, మల్లేష్, పుల్లయ్య తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఆదినారాణ రెడ్డి, భాస్కర్‌రెడ్డి, సూర్యప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

– వైఎస్సార్‌సీపీలో చేరిన మాజీ సర్పంచ్

పట్టణంలోని వైష్ణవి ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్, ఎర్రగుంట్ల మాజీ సర్పంచ్ బోయ వెంకటేశ్వర్లు తన కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం మంత్రి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు పోస్టుపసాద్, నాయకులు లక్ష్మన్నతదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాసనగర్ నుంచి 50 మంది...

పట్టణంలోని శ్రీనివాస నగర్‌కు చెందిన బలిజ సంఘం నాయకుడు గద్దం సురేష్ 50 మంది అనుచరులతో మంత్రి బుగ్గన సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు.

మంత్రిని సన్మానించిన జంగాల కాలనీ వాసులు


మాట్లాడుతున్న మంత్రి బుగ్గన

డోన్ : పట్టణంలోని జంగాల కాలనీ వాసులు ఆదివారం మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. కాలనీలో రూ.1.50కోట్లతో అభివృద్ధి పనులు పూర్తి చేసిన సందర్భాన్ని పూర్తి చేసుకొని మంత్రిని సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఆ కాలనీలో జరిగిన కార్యక్రమంలో మంత్రి చేసిన సాయాన్ని జంగాల నాయకులు గుర్తు చేశారు. గతంలో తమ కులానికి చెందిన చిన్నారిని కొందరు దుండగులు కిడ్నాప్ చేస్తే మంత్రి జోక్యం చేసుకొని పోలీసుల సహకారంతో 24 గంటల్లో తమకు అప్పగించారని కొనియాడారు. స్పందించిన మంత్రి కాలనీని ఇంకా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బోయ సుమలత, వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జ్ బోయ సురేష్, జంగాల సంఘం నాయకుడు రాముడు తదితరులు పాల్గన్నారు.

గంగమ్మ మాన్యం అన్యాక్రాంతం కాకుండా కాపాడాం


మాట్లాడుతున్న మంత్రి బుగ్గన

డోన్ : గంగపుత్రుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేసిందని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. ఆ సంఘం నాయకుడు, మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ అధ్యక్షతన మంత్రి స్వగృహంలో ఆదివారం జరిగిన గంగపుత్రుల సమావేశంలో బుగ్గన మాట్లాడారు. సున్నపుబట్టీల సెంటర్ వద్ద గంగమ్మ మాన్యం భూమిని అన్యాక్రాంతం కాకుండా కాపాడగలిగామన్నారు. త్వరలోనే కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి తమవంతు సహకారాన్ని తప్పకుండా అందిస్తామని గంగపుత్రులకు హామీ ఇచ్చారు. సమావేశంలో సంఘం నాయకులు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతో అన్ని వర్గాలకు న్యాయం


బుగ్గన అర్జున్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన ఐదవ వార్డు యువకులు

బేతంచెర్ల: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో అన్ని సామాజిక వర్గాలకు న్యాయం జరుగుతుందని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తనయుడు బుగ్గన అర్జున్ రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి తెలిపారు. ఆదివారం పట్టణంలోని 4, 5 వార్డుల్లో కౌన్సిలర్ చింతల నాగిరెడ్డి, పట్టణ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ ఖాజా, నాయకులు ఖాజా, దస్తగిరి, డక్కి శేఖర్ ఆధ్వర్యంలో వారు ప్రచారం నిర్వహించారు. వారు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం ఐదేళ్లలో డోన్ నియోజకర్గంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. రూ. 351 కోట్లతో గోరుకల్లు రిజర్వాయర్ నుంచి తాగునీరు తెచ్చి మంత్రి బుగ్గన శాశ్వత పరిష్కారం చూపారని చెప్పారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీలో చేరిన 5వార్డుకు చెందిన యువకులకు అర్జున్‌రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు నారాయణ, వైఎస్సార్‌సీపీ నాయకులు గూని నాగరాజు, మల్లి, మధు సూధన్‌రెడ్డి, సలీమ్, నాగేశ్వరరావు, బొల్లి మద్దిలేటి, వలీ బాషా,సత్తార్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

గడ్డివాము దగ్ధం

డోన్ టౌన్ : పట్టణంలోని శ్రీరాం నగర్‌లో ప్రమాదవశాత్తు పశు గ్రాసానికి నిప్పు అంటుకొని అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. కాలనీకి చెందిన రైతు వెంకట్రాముడు పశువుల కోసం ఖాళీ ప్రదేశంలో రూ.లక్ష విలువ పశుగ్రాసాన్ని నిల్వ చేసుకున్నాడు. ఆదివారం ఉదయం అకస్మాత్తుగా మంటలు రావడంతో కుటుంబ సభ్యులు గుర్తించారు. వారు మంటలు ఆర్పేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.

గుళ్లదూర్తిలో టీడీపీకి షాక్


వైఎస్సార్‌సీపీలో చేరిన గుళ్లదూర్తికి గ్రామస్తులతో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

- ఎమ్మెల్యే కాటసాని సమక్షంలో 50 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక

బనగానపల్లె రూరల్ : బనగానపల్లె నియోజకవర్గంలోని కోవెలకుంట్ల మండలం గుళ్లదూర్తి గ్రామంలో టీడీపీకి భారీ షాక్ తగిలింది. ఆదివారం గ్రామంలో టీడీపీకి చెందిన 50 టీడీపీ కుటుంబాలు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. స్థానిక ఎమ్మెల్యే స్వగృహంలో జరిగిన ఈ కార్యక్రమంలో పల్లె గోపాల్, తెలుగుశేఖర్, సిద్దుగారి వెంకటరామిరెడ్డి, బోడ్డుబోయిన చిన్న పుల్లయ్య, గుద్దేటి చిన్నపుల్లారెడ్డి, తలారి కిట్టయ్య, దుద్యాల సుబ్బరాయుడు, దారా షడ్రక్, కాతా సూర్య నారాయణ రెడ్డి,వంగల నడిపెన్న, చాకలి బాలహుస్సేని, తలారి మల్లీ, టైలర్ పుల్లన్న, తెలుగు బాలరాముడు, ఎర్రం సుదర్శన్‌రెడ్డి, మంగలి శ్రీనివాసులు, షేక్‌హుస్సేన్‌సా, చాకలిదస్తగిరి, బోయ రామసుబ్బయ్య, చాకలి పుల్లయ్య, చాకలి సుబ్బరాయుడు, చింతకుంట లక్ష్మన్న చింతకుంట సుబ్బరాయుడు, సాలేసుబ్బరాయుడు, చీమల ధనుజయ, తెలుగు బాలుడు, దారా నడిపెన్న, సమ్మలమడుగు పాములేటి, గాజగూడూరు నాగ ఓబులేసు, నల్లగట్ల చిన్ననరసింహాలు, తెలుగు రామసుబ్బయ్య తదితరులు వైఎస్సార్‌సీపీ కండువా కప్పుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు పేరా నాగార్జునరెడ్డి,ఫారెస్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ఇట్టే కరుణాకర్, పేరా హృషి కేశవరెడ్డి, బోరెడ్డి వెంకటేశ్వర రెడ్డి,కర్నాటి ఓబులరెడ్డి, కర్నాటి అరవింద్‌రెడ్డి, బత్తుల వెంకట సుబ్బయ్య, అరికట్ల, శ్రీనివాసరెడ్డి, కాతాసురేష్‌రెడ్డి, మెట్లబాలరాజు, పాలూరి కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీకి మద్దతివ్వండి


ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి

అవుకు: ప్రజల వద్దకే పాలన సాగించిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి ప్రతిఒక్కరూ మద్దతు ఇవ్వాలని ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి కోరారు. ముందుగా ఉపసర్పంచ్ చల్లా రఘునాథ్ రెడ్డి, నంద్యాల జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి ముడియాల జయచంద్రారెడ్డి, నాయకులు పోతిరెడ్డి శ్రీనివాస రెడ్డితో కలిసి విజయవాడలో సీఎం వైఎస్ జగన్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ, ఆయనకు దేవుడి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండి సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని స్థానిక పట్టణంలోని చెన్నకేశవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పట్టణంలోని కోటవీధిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ కార్యదర్శి శేగు వెంటకేశ్వర్లు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మేడంఆంజనేయులు, నాయకులు తల్లం నాగభూషణం, గని రాయుడు, శ్రీరాములు, ఎల్లాల వెంకటేశ్వర్లు, సీతారామయ్య, ప్రభాకర్, గడేకారి గౌష్, మత్తేషా, తెలుగు సంఘం నాయకులు శ్రీను, సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ పాలనలో ప్రతి గ్రామం అభివృద్ధి


రోడ్డు షో లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె : వైఎస్సార్‌సీపీ పాలనలో నియోజకవర్గంలో ప్రతి గ్రామం అభివృద్ధి చెందిందని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం మండలంలోని రామతీర్థం, నందివర్గం, బీరవోలు, చెరువుపల్లె గ్రామాల్లో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసానికి ప్రతి గ్రామంలోనూ అపూర్వస్వాగతం లభించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్ ఇచ్చిన హామీలతోపాటు ఇవ్వని మరెన్నో హామీలు నెరవేర్చారని గుర్తు చేశారు. సీఎం వైఎస్ జగన్ పాలనలో గ్రామాలు అభివృద్ధి బాటలో పయనిస్తున్నాని, ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో సచివాలయం, ఆర్‌బీకే, హెల్‌క్లినిక్‌లు వెలిశాయన్నారు. గ్రామ సచివాయాల ఏర్పాటుతో ప్రజల ఇంటి వద్దకే పాలన అందుతుండగా ఆర్‌బీకేల ద్వారా రైతులకు సకాలంలో ఎరువులు లభిస్తున్నాయన్నారు. హెల్త్ క్లినిక్‌ల ద్వారా గ్రామాల్లోనే ప్రజలకు వైద్య సౌకర్యం లభిస్తున్నట్లు పేర్కొన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు 2014–19 కాలంలో ఇచ్చిన ఒక హామీ నెరవేర్చలేదన్నారు. మళ్లీ మోసపూరిత హామీలతో ప్రజల ముందుకు వస్తున్నారని, మభ్యపెట్టే హామీలను నమ్మొద్దని ప్రజలను కోరారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ సీఎంగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు గుండం నాగేశ్వరరెడ్డి, అంబటి రవికుమార్‌రెడ్డి, సిద్దంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి, అత్తార్ జాహెద్, పీఆర్ వెంకటేశ్వరెడ్డి, శివరామిడ్డి, అల్లె సురేష్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు సురేష్‌నాయుడు, వీ లక్ష్మీదేవి, హుస్సేన్‌బీ, శివలక్ష్మీ, కుర్ణి కార్పొరేషన్ డైరెక్టర్ శ్యామలదేవి ఎంపీటీసీ సభ్యులు నారాయణ, మాజీ ఎంపీటీసీ సభ్యులు సంట్టెన్న, మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు బషీర్‌అహ్మద్, ఖాజాహుస్సేన్, పుల్లయ్య, చిన్నబాషా తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమావేశం

బనగానపల్లె పట్టణంలోని ఖాజీవాడ మసిద్ సమీపంలో ఆస్థానం నవాబుజాన్ ఇంటిలో ఆదివారం ఆత్మీయ సమావేశం జరిగింది. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డితో పాటు సతీమణి కాటసాని జయమ్మ, కుమారుడు కాటసాని ఓబులరెడ్డి, కోడలు మేధాశ్రీరెడ్డి సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల వద్దకే పాలన కొనసాగించేందుకు వైఎస్సార్‌సీపీని మరోమారు ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ముస్లిం మైనార్టీ వైఎస్సార్‌సీపీ కార్యదర్శి అత్తార్ జాహెద్ హుస్సేన్, ఎవరెస్టుబాబు తదితరులు పాల్గొన్నారు.


అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మంత్రి బుగ్గన


అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాటసాని, నాయకులు


నివాళులర్పిస్తున్న బుగ్గన అర్జున్‌రెడ్డి, ఎంపీపీ బుగ్గన, చైర్మన్ చలంరెడ్డి

డోన్, బనగానపల్లె నియోజకవర్గాల్లో ఆదివారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. రాజకీయ పార్టీలు, ప్రజా, ఉద్యోగ, కుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు అంబేడ్కర్ విగ్రహాలు, చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో అంబేడ్కర్ త్యాగాలను వక్తలు గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.


అంబేడ్కర్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, సిబ్బంది


అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న దృశ్యం


నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

జగన్ ప్రజాదరణను ఓర్వలేకనే దాడి

- ప్రజాస్వామ్యంలో ఇది మంచి పద్ధతి కాదు
- వచ్చే ఎన్నికల్లో టీడీపీ పతనం తప్పదు
- జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి


మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి


కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్న నాయకులు


బుగ్గన అర్జున్‌రెడ్డి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

కొలిమిగుండ్ల: మేమంతా సిద్ధం బస్సు యాత్రకు అడుగడుగునా సీఎం వైఎస్ జగన్‌కు లభిస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక దాడికి పాల్పడటం దుర్మార్గమైన చర్య అని జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అన్నారు. ఆదివారం కొలిమిగుండ్లలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజయవాడలో సీఎం వైఎస్ జగన్ బస్సు యాత్రలో ఉండగా దుండగులు ఉద్దేశపూర్వకంగానే దాడికి తెగబడ్డారని ఖండించారు. దేశ ప్రధానితో పాటు పలు రాష్ట్రాల సీఎంలు ఖండించారన్నారు. అయితే టీడీపీ నాయ కులు మాత్రం రక రకాలుగా విమర్శించడం సిగ్గుచేటన్నారు. బస్సు యాత్రలో రాయలసీమ, ప్రకాశం,నెల్లూరు జిల్లాలతో పాటు ఎన్టీఆర్ జిల్లాలో సైతం కనీవిని ఎరుగని రీతిలో సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిపొందిన ప్రజలు బ్రహ్మరథం పట్టడంతో సహించలేక దాడులకు తెగబడ్డారని ఆరోపించారు. త్వరలో జరిగే ఎన్నికల్లో టీడీపీకి పతనం తప్పదని అన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి,జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు పేరం సత్యనారాయణరెడ్డి,సర్పంచ్ ఈశ్వరయ్య, వైస్ ఎంపీపీ క్రిష్టారెడ్డి,నాయకులు సత్తిగారి రామిరెడ్డి,అంబటి రామ్మోహన్‌రెడ్డి,పులి రామనాథరెడ్డి,కామిని తిమ్మారెడ్డి పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే చంద్రబాబు కుట్ర

బనగానపల్లె రూరల్ : వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి తప్పదనే భయంతోనే చంద్రబాబు నాయుడు కూటమితో కలిసి సీఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డిపై కుట్రలకు పాల్పడుతున్నారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. సీఎం వైఎస్ జగన్ మహన్‌రెడ్డి పై చేసిన దాడికి నిరసనగా ఆదివారం పట్టణంలోని అవుకు మెట్ట వద్ద ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. చంద్రబాబుకు వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ బస్సు యాత్రకు రాయలసీమతో పాటు కోస్తా ప్రాంతంలో కూడ ఊహించని విధంగా ప్రజల నుంచి వస్తున్న ఆదారణను చూసి చంద్ర బాబునాయుడు ఓర్వలేక, కూటమి నాయకులతో కలిసి కుట్రలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. సీఎంపై దాడి హేయమైన చర్య అని ఖండించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మీసుబ్బమ్మ, మార్కెట్‌యార్డు చైర్మన్ దీవెన్నమ్మ, సజ్జాద్‌హుస్సేన్, పోలూరి వెంకటసుబ్బయ్య, మల్లారెడ్డి, మద్దయ్య, మహేష్, అబ్దుల్‌ఫైజ్, మహబూబ్‌వలి, నారాయణ, బాలు, రామచంద్రారెడ్డి,గౌస్, బాలు, కంబగిరి, కిశోర్, యల్లయ్య, గౌండవలి, కూరగాయాల రహిమాన్, విఘ్నేష్, శ్రీరాములు పాల్గొన్నారు.

పక్కా ప్లాన్‌తోనే సీఎం జగన్‌పై దాడి

సంజామల: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి పెరుగుతున ప్రజాధరణను ఓర్వలేక పచ్చనేతలు దాడికి తెగబడ్డారని మాజీ జెడ్పీ చైర్మన్ మల్కిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి ఆరోపించారు. సీఎం వైఎస్ జగన్‌పై దాడిచేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఆదివారం నొస్సం గ్రామంలోని తన నివాసంలో ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌కు అడుగు అడుగునా ప్రజలు ఘనంగా స్వాగతం పలుకుతున్నారని, జన నీరాజనాన్ని చూడలేక కూటమి దాడి చేయించిందని ఆరోపించారు. చంద్రబాబు, పవన్ సీఎం వైఎస్ జగన్‌పై వ్యక్తిగత ద్వేషం పెంచకున్నారని ఆరోపించారు. సార్వత్రిక ఎన్నికల్లో కూటమికి ప్రజలు గుణపాఠం చెబుతారన్నారు.

కూటమి కుట్రతోనే సీఎం జగన్‌పై దాడి

కోవెలకుంట్ల: టీడీపీ, జనసేన , బీజేపీ కూటమి కుట్రతోనే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై దాడి జరిగిందని గ్రామ సచివాలయ బనగానపల్లె నియోజకవర్గ కోఆర్డినేటర్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి, ఏపీ ఎన్‌జీఓ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు గువ్వల రామకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ న్యాయ విభాగ జిల్లా కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి ఆరోపించారు. ఆదివారం పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. శనివారం విజయవాడకు చేరుకున్న మేమంతా సిద్ధం బస్సుయాత్రలో సీఎంపై దాడి చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. సీఎం జగన్‌కు ప్రజల్లో లభిస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక దాడులకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడి చేసినవారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు జగన్‌మోహన్‌రెడ్డి, సుబ్బయ్య, గజ్జెలరెడ్డి, డీసీ ఉసేన్, దస్తగిరి పాల్గొన్నారు.

కుట్రతోనే సీఎం జగన్‌పై దాడి

బేతంచెర్ల: సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ప్రజల్లో పెరుగుతున్న జనాధారణను చూసి వచ్చే ఎన్నికల్లో గెలవలేమని దురుద్ధేశంతోనే నారావారి రాక్షస రూపం కుట్రలో భాగంగా టీడీపీ నాయకులు సీఎం జగన్‌పై రాయితో దాడిచేసి గాయపరిచారని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తనయుడు అర్జున్ రెడ్డి, ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, ఉర్దూ అకాడమీ డైరక్టర్ ముర్తుజావలీ, గిడ్డంగుల శాఖ డైరక్టర్ బాబుల్ రెడ్డి అన్నారు. సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై శనివారం రాత్రి జరిగిన దాడికి నిరసనగా వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయం నుంచి నల్లబ్యాడ్జీలు ధరించి పట్టణ పురవీధుల గుండా భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కుట్రలు పన్నుతున్న చంద్రబాబుకు సార్వత్రిక ఎన్నకల్లో ఓటుతో గుణపాఠం చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు నాగరాజు, తిరుమలేశ్వర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, బలరాముడు, భాస్కర్, సంథాని బాషా, డక్కి శేఖర్, మద్దిలేటి, సాయి కిరణ్, మధు, తిమ్మయ్య, బండి కుమార్ పాల్గొన్నారు.

వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై దాడికి నిరసన

అవుకు: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై విజయవాడలో జరిగిన దాడిని ఖండిస్తూ అవుకు మండల వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఆదివారం నల్ల బ్యాడ్జీలను ధరించి కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. ముందుగా స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయం నుంచి మార్కెట్ వీధి, బస్టాండ్, గుర్రాల పేట, తేరువీధుల మీదుగా కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి ముడియాల జయచంద్రారెడ్డి, నాయకులు దుగ్గిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రచారంలో భాగంగా విజయవాడలో పర్యటిస్తున్న సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై భౌతిక దాడి చేసి గాయపరచటం చాలా దారుణమన్నారు. ఎస్‌ఆర్ ఈజీఎస్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ ముక్కమళ్ల పుల్లారెడ్డి, జేఏసీ కన్వీనర్ తల్లం సుబ్రహ్మణ్యం, చాకలి సంఘం, యాదవ సంఘం అధ్యక్షులు పాశం వెంకటేశ్వర్లు, మద్దయ్య, నాయకులు సంజామల బాలుడు, వెంకటేశ్వర్ రెడ్డి , ఆచారి రాఘవ, నాగేషు, బెలుం భాషా, ఎమ్మార్పీస్ రాజు పాల్గొన్నారు.

కోవెలకుంట్ల: త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో టీడీపీ అధినేత చంద్రబాబుకు ఓటమి భయం పట్టుకుందని ఏపీ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కర్రా గిరిజా హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి ఆమె స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌కి ప్రజల్లో వస్తున్న ఆదరణను టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి జీర్ణించుకోలేకపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్‌పై దాడి హేయమైన చర్య అని ఖండించారు.